بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 18.10.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర, విశ్వాసభరిత ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 18.10.2019 తేదీన - మస్జిద్ మహ్దీ, స్ట్రాస్ బర్గ్, ఫ్రాన్స్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల ప్రస్తావన జరుగుచున్నది. నేడు కూడ అదే ప్రస్తావన చేయుదును. ఇంతకు ముందు హజ్రత్ ఖుబైబ్ బిన్ అది ప్రస్తావన జరిగినది. వారి కొంత ప్రస్తావన మిగిలి యుండెను. అమరత్వము సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నా సలాం అందించుమని వారు అల్లాహ్ తఆలానుద్ధేశించి వేడుకొనిరి. కనుక అల్లాహ్ తఆలా ఆ సలాంను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించెను కూడ. ఒక సమావేశములో కూర్చొని వుండగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వఅలైకుముస్సలాం అని కూడ అనిరి. వారు అమరులైనారని అనుచరులకు తెలిపిరి కూడ.

హజ్రత్ ఖుబైబ్ బిన్ అదిని బంధించిన సంఘటన గురించి మరో కథనము ఇట్లు కూడ గలదు. జహీర్ బిన్ అబూ ఈహాబ్ ఇంట్లో హజ్రత్ ఖుబైబ్ బిన్ అది ఖైదీగా యుండిరి. అతను స్వతంత్రమిచ్చిన బానిస మఆవియా, తర్వాత ఇస్లాం ఆమె స్వీకరించినది. ఆమె ఇట్లు తెలిపేది. అల్లాహ్ తఆలా ప్రమాణముగా నేను హజ్రత్ ఖుబైబ్ కంటే మంచి వ్యక్తిని ఎవరిని చూడలేదు. నేను వారిని తలుపు సందులోంచి చూసేదానిని. వారు గొలుసులతో బంధించి వుండగా ఒక మనిషి తలకు సమానమైన మోతాదులో హజ్రత్ ఖుబైబ్ వద్ద ద్రాక్ష ఫలముల గుచ్ఛ వుండెడిది. నాకు తెలిసినంత వరకు ఆ ప్రాంతములో ద్రాక్ష పండ్లు ఆ కాలములో దొరికేవి కావు. అది అల్లాహ్ అందించిన ఆహారము తప్ప మరేమి లేకుండెను. హజ్రత్ ఖుబైబ్ తహజ్జుద్‌లో పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారు. స్త్రీలు దానిని విని రోధించేవారు. అటుల వారిపై ఆ స్త్రీలకు కనికరం కలిగేది. ఓ ఖుబైబ్ ! నీకేమైనా అవసరమున్నదా? అని నేనొక రోజు అడిగితిని. కాని వారు సమాధానమివ్వలేదు. మరొక రోజు నా గడ్డము మొ॥ కత్తిరించుకొనుటకు నాకు ఒక కత్తి ఇవ్వండని హజ్రత్ ఖుబైబ్ అడిగిరి. కావున నేను నా కుమారుడైన అబూ హుసేన్ చేత కత్తి పంపించితిని. బాలుడు వెళ్ళిన తర్వాత నా కుమారుడు అతని వద్ద వున్నాడు, అతడు ఆ కత్తితో ప్రతీకారము తీసుకొనవచ్చును, నేనెందుకు ఇలా చేసితిని? అనే ఆలోచన నాకు కలిగినది. హజ్రత్ ఖుబైబ్ ఆ కత్తి తీసుకొని హాస్యముగా నువ్వు చాలా ధైర్యవంతుడవు, నేను తిరగబడుతానని నీ తల్లికి భయము కాలేదా, నీ చేత నాకు కత్తి పంపించినది, మీరు నన్ను హత్య చేయాలని సంకల్పించుకొన్నారని అనిరి. అప్పుడు నేనిట్లంటిని. ఓ ఖుబైబ్! నేను అల్లాహ్ తఆలా సంరక్షణ వలన భయపడలేదు. నేను మీ దేవున్ని నమ్మి ఈ బాలుని ద్వారా కత్తి పంపించితిని. నువ్వు దానితో నా కుమారుణ్ణి హత్య చేయుటకు నేను కత్తి పంపలేదు. బదులుగా ఖుబైబ్ ఇట్లనిరి. నేను ఈ బాలుణ్ణి హత్య చేయను. మేము మా ధర్మములో తిరుగుబాటును ధర్మబద్ధముగా భావించము. ఇంకా ఆమె ఇట్లనిరి. ప్రజలు రేపు ఉదయం నిన్ను ఇక్కడి నుండి తీసుకెళ్ళి హత్య చేయనున్నారని నేను ఖుబైబ్‌నకు తెలిపితిని. ప్రజలు మరుసటి రోజు వారిని గొలుసులతో బంధించి తన్యీమ్ తీసుకెళ్ళిరి. మక్కా నుండి మదీనా మార్గాన మూడు మైళ్ళ దూరములో ఈ ప్రాంతమున్నది. ఖుబైబ్ ఉదంతం చూడడానికి పిల్లలు, స్త్రీలు, బానిసలు అనగా మక్కాలోని చాలా మంది అక్కడికి చేరుకొనిరి. అప్పుడు మక్కాలో ఎవరు లేకుండిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు వ్రాసిరి. హజ్రత్ ఖుబైబ్‌తో పాటు హజ్రత్ జైద్ బిన్ దస్న కూడ బంధించబడినందున వారిని హత్య చేయు ఉదంతమును తిలకించడానికి మక్కా నాయకుడు అబూసుఫ్యాన్ కూడ వచ్చెను. అతడు జైద్‌నుద్దేశించి ఇట్టడిగెను. నీ చోట ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వుండి నువ్వు నీ గృహములో నిశ్చింతగా విశ్రాంతి తీసుకోవడం నీకు ఇష్టము లేదా? జైద్ చాలా కోపముతో ఇట్లు

సమాధానమిచ్చిరి. అబూసుఫ్యాన్ నువ్వు ఏమంటున్నావు. మదీనా వీధులలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదానికి ముళ్ళు కుచ్చుకోవడం కంటే నేను మరణించడం మంచిదని నేను భావిస్తాను. ఈ విశ్వసనీయత వలన అబూసుఫ్యాన్ ప్రభావితం కాకుండా వుండలేక పోయెను. అతడు ఆశ్చర్యముతో జైద్‌ను చూచి నెమ్మదిగా ఇట్లనెను. అల్లాహ్ సాక్షిగా! ముహమ్మద్ అనుచరులు ముహమ్మద్ ను ప్రేమించినంతగా ఒకరు మరొకరిని ప్రేమించినట్లు నేను చూడలేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మరో అనుచరులైన హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ ఉబై బిన్ సలూల్ ప్రస్తావన ఇప్పుడు చేయుదును. హ్రజత్ అబ్దుల్లాహ్ ఖజ్‌రజ్ తెగలోని బనూ ఔఫ్ శాఖకు చెందిన వారు. దాంబికుల నాయకుడు అబ్దుల్లాహ్ ఉబై బిన్ సలూల్ కుమారులు వీరు. అతి వినమ్రులు, విశ్వసనీయులైన అనుచరులు. మూర్ఖత్వ కాలములో హ్రజత్ అబ్దుల్లాహ్ నామము ఖబ్బాబ్ యుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి నామము మార్చి అబ్దుల్లాహ్ అని పెట్టిరి. ఖబ్బాబ్ షైతాన్ నామమని అనిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ ఇస్లాం స్వీకరించిరి. వారు మంచి ముస్లింగా పేరు గాంచిరి. వీరు గొప్ప అనుచరులలో పరిగణింపబడేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హ్రజత్ అబ్దుల్లాహ్ బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో పాల్గొనిరి. ఇస్లాం కంటే పూర్వమే హ్రజత్ అబ్దుల్లాహ్‌కు వ్రాయడం, చదవడం వచ్చేది. హ్రజత్ అబ్దుల్లాహ్ ద్వారా హ్రజత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హు కొన్ని హదీసులు తెలిపిరి. దైవవాణి లేఖకునిగా కూడ హ్రజత్ అబ్దుల్లాహ్‌కు సత్కారము లభించినది. ఒక కథనములో ఇట్లు గలదు. ఉహద్ యుద్ధములో హ్రజత్ అబ్దుల్లాహ్ రెండు దంతములు విరగిపోయినవి. అప్పుడు వాటి బదులు స్వర్ణ దంతములు పెట్టించుకొమ్మని వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

వచ్చే సంవత్సరం మనము మరల బదర్ మైదానములో కలుస్తామని ఉహద్ యుద్ధము సందర్భమున అబూసుఫ్యాన్ సవాలు విసిరెను. ఈ సవాలును స్వీకరిస్తున్నామని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించిరి. కావున రెండవ సంవత్సరం షవ్వాల్ నెల చివరలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుమారు 15 వందల మందిని తీసుకొని మదీనా నుండి బయలు దేరిరి. మరో వైపు అబూసుఫ్యాన్ బిన్ హరబ్ కూడ రెండు వేల మంది ఖురైషీలతో కూడిన సైన్యమును తీసుకొని మక్కా నుండి బయలు దేరెను. ఇంత పెద్ద సైన్యము తన వెంట వున్నను అతడు లోలోపల భయానికి లోనై ముస్లిములతో తారసపడకూదని ఆశించుచుండెను. అందుకే అతడు ఒక వ్యక్తిని మదీనాకు పంపెను. అతడు ఖురైషీల శక్తి, సన్నాహాల గురించి అసత్య కథనములు వనిపించి ముస్లిములలో భయాందోళన కలిగించుటకు ప్రయత్నించెను. కనుక బలహీన విశ్వాసమున్న కొందరు వ్యక్తులు భయపడిరి కూడ. కాని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములకు నచ్చచెప్పి వారిని ప్రోత్సహించిరి. తుదకు నేను ఒంటరిగా వెళ్ళవలసి వచ్చినా వెళ్తానని వారు చెప్పిరి. అప్పుడు ముస్లిముల మనోధైర్యము రెట్టింపైనది. కావున వారు యుద్ధమునకు బయలు దేరుటకు సిద్ధమైరి. ఇలా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెయ్యిన్నర మంది అనుచరులతో మదీనా నుండి బయలు దేరిరి. అటు నుండి అబూసుఫ్యాన్ రెండు వేల మంది సైనికులతో మక్కా నుండి బయలు దేరెను. కాని దైవికముగా ముస్లిములు తమ వాగ్దానము ప్రకారము బదర్ మైదానమునకు చేరుకొన్నారు. కాని ఖురైషీల సైన్యము కొంచెం ముందుకెళ్ళి వెను దిరిగి మక్కాకు చేరుకొనెను. ముస్లిముల సైన్యము ఎనిమిది రోజుల వరకు బదర్‌లో విడిది చేసెను. కాని ఖురైషీయుల సైన్యము రాలేదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ నుండి బయలు దేరి మదీనా తిరిగి వచ్చేసిరి. ఈ యుద్ధము బదరుల్ మౌయిద్ (వాగ్దాత్త యుద్ధము) అనబడును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ హి్రజి 12వ సం॥లో హ్రజత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో యమామ యుద్ధములో అమరులైరి. హ్రజత్ ఉసామా బిన్ జైద్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సారి ఒక పశువుపై స్వారి అయి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ వున్న ఒక సమావేశము దగ్గర నుండి వెళ్ళుచుండిరి. అప్పటికి అతడు ఇస్లాంలో చేరలేదు. అందులో అనుమానితులైన కొందరు యూదులు, కొందరు ముస్లిములు కూడ ఉపస్థితులై యుండిరి. ఆ సమయములో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ కూడ యుండిరి. ఆ పశువు దుమ్ము సమూహముపై పడగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై తన చద్దరుతో తన ముక్కు మూసుకొని

మాపై దుమ్ము వేయకుమని అనెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సలాం చేసి పశువుపై నుండి దిగిరి. వారు వారిని అల్లాహ్ వైపు ఆహ్వానించి, వారికి పవిత్ర ఖుర్ఆన్ చదివి వినిపించిరి. ఓ వ్యక్తి! నువ్వు చెప్పిన విషయము కంటే మరో మంచి విషయము లేదా? మా సమావేశములకు వచ్చి బాధ పెట్టకుము, తన నివాసమునకు చేరుకొని, నీ వద్దకు వచ్చిన వారికి మాత్రమే వినిపించుమని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ అనెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా ఇట్లనిరి. కాదు. ఓ దైవ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం మా సమావేశములకు వచ్చి మాకు చదివి వినిపించగలరు. మాకీ విషయము ఇష్టమే. ఫలితముగా ముస్లిములు, అన్యారాధకులు, యూదులు పరస్పరం నిందించుకోసాగిరి. వారు ఒకరు మరొకరిపై దాడి చేయుటకు దాదాపు సన్నద్ధమైరి. కాని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని శాంతపరచి, నచ్చచెప్పిరి. కావున వారు శాంతించిరి. అన్యారాధకులు, గ్రంథము గల వారిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు విస్మరించేవారు. వారు బాధ పెట్టినను సహనము పాటించేవారు.

తుదకు అల్లాహ్ తఆలా ముస్లిములకు అనుమతించినందున బదర్ ప్రాంతములో వారిని ఎదురించిరి. ఈ యుద్ధములో అల్లాహ్ తఆలా అవిశ్వాసులైన ఖురైషీలలోని పెద్ద పెద్ద నాయకులను హతమార్చెను. ఇప్పుడీ సంఘము చాలా మెరుగైనదని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్, అతని సన్నిహితులు అనుకొనిరి. కావున వారు ఇస్లాంపై స్థిరంగా వుంటామని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున బైఅత్ చేసిరి. బదర్ యుద్ధములో విజయము భించినందున వారు భయపడి ఇస్లాం స్వీకరించిరి.

ఉహద్ యుద్ధము సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములను సమావేశపరచి ఖురైషీల ఈ దాడిని మనము మదీనాలో వుండి ఎదురించాలా లేక బయటికి వెళ్ళి ఎదుర్కొనాలా అని వారితో సలహాలు అడిగిరి. సలహాల సేకరణ కంటే ముందే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి. నేటి రాత్రి నేను స్వప్నములో ఒక గోవును చూచితిని. నా ఖడ్గపు కొణ విరిగినట్లు కూడ నేను చూచితిని. ఆ గోవు వధించబడు చున్నట్లు కూడ నేను చూచితిని. ఒక గట్టి రక్షణ కవచములో నేను హస్తమును పెట్టినట్లు కూడ చూచితిని. ఒక గొర్రెపై నేను స్వారి అయినట్లు చూచితిని. ఇందుకు పారాయణము వారిట్లు తెలిపిరి. గోవు వధించబడుట అనగా నా అనుచరులు కొందరు అమరులగుదురు. నా ఖడ్గ కొణ విరుగుటనగా నా బంధువులలో ఒకరు అమరులగుదురని తెలుస్తున్నది. లేదా నాకే స్వయముగా ఏదో గాయము తుగులును. రక్షణ కవచములో హస్తము పెట్టుటనగా ఈ దాడిని ఎదుర్కొనుటకు మనము మదీనాలో యుండుటయే మంచిది. గొర్రెపై స్వారి అగుటనగా అవిశ్వాసుల నాయకుడు ముస్లిముల ద్వారా ఇన్షాఅల్లాహ్ హతమగును.

అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం సలహా అడిగిరి. మదీనాలోనే వుండి దాడిని ఎదుర్కొనుట మంచిదని కొందరు పెద్ద అనుచరులు సలహా ఇచ్చిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అభిప్రాయమును ఇష్టపడిరి. మదీనాలో వుండి యుద్ధము చేయుటయే మంచదినపిస్తుందని కూడ అనిరి. కాని అధిక అనుచరులు ప్రత్యేకంగా బదర్ యుద్ధములో పాల్గొనని నవయువకులు బయటికి వెళ్లి మైదానములో యుద్ధము చేయాలని చాలా పట్టుబట్టిరి. వారెంత ఉత్సాహముతో ఈ సలహా ఇచ్చినారనగా వారి ఉత్సాహమును చూచి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మాటను అంగీకరించిరి. అనంతరం వారు లోనికి వెళ్ళి తల పాగ కట్టుకొని ఆయుధములు ధరించి అల్లాహ్ నామముతో బయటికి వచ్చిరి. ఈ మధ్య హజ్రత్ సాద్ బిన్ మఆజ్, ఇతర పెద్ద అనుచరులు నవయువకులకు న్నచెప్పడంతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిప్రాయమును కాదని తమ అభిప్రాయమునకు పట్టుబట్టకూడదని వారికి తమ తప్పిదము తెలిసినది.

కావున వారందరు ముక్తకంఠముతో మేము మీ అభిప్రాయమును కాదని మా అభిప్రాయమునకు పట్టుబటి తప్పు చేశాము, కావున మీరు తోచిన విధంగా చేయండని వేడుకొనిరి. అల్లాహ్ తఆలా ఏదో ఒక తీర్పు చెప్పనిదే ఆయుధములు ధరించిన తర్వాత విడవడం ఒక ప్రవక్తకు తగదని వారు సమాధానమిచ్చిరి. కావున ఇప్పుడు అల్లాహ్ తఆలా నామముతో బయలు దేరండి. మీరు సహనము పాటించినచో అల్లాహ్ తఆలా మీకు సహకరించును.

రెండవ రోజు 15 షవ్వాల్ హిజ్రి మూడవ సం॥ తెల్లారక ముందే ఇస్లామీ సైన్యమును తీసుకొని బయలు

దేరిరి. ఉదయం కాగానే ఉహద్ ప్రాంతమునకు చేరుకొనిరి. ఈ సందర్భమున దాంబికుల నాయకులు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ కుట్రకు పాల్పడి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నా మాట వినకుండా నవయువకులు చెప్పినందున బయటికి వచ్చారు, కనుక నేను వీరితో కలిసి యుద్ధము చేయలేనని తన సన్నిహితులైన మూడు వందల మందిని తీసుకొని తిరిగి వెళ్ళి పోయెను. కావున ఇప్పుడు ముస్లిముల సంఖ్య కేవలం ఏడు వందలు మాత్రమే మిగిలి యుండెను. అవిశ్వాసుల మూడు వేల సంఖ్యకు బదులుగా నాలుగవ వంతు మాత్రమే ముస్లిములుండిరి. అనంతరం యుద్ధము జరిగినది. ఈ సంఘటన గురించి ఇంకా కొన్ని విషయములున్నవి. కావున వచ్చే ఖుత్బాలో వివరిస్తాను.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ ఖ్వాజా రషీదుద్దీన్ ఖమర్ వల్దు కీ॥ శే॥ మౌలానా ఖమ్రుద్దీన్ గారి సద్గుణములను ప్రస్తావించి, 10 అక్టోబర్ తేదీన కొద్ది పాటి అనారోగ్యము తర్వాత 86 సం॥ల వయసులో మృతి చెందారని తెలిపిరి. انا للہ وانا الیہ راجعون.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |